## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం డి.పోచంపల్లికి నివాసులు బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నోట్‌బుక్‌ల పంపిణీ ద్వారా విద్యార్థులకు అండగా నిలిచేందుకు బొంగునూరు విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో చదువును కొనసాగించేలా ప్రోత్సహించడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని తెలిపారు. విద్యార్థులు అంకితభావంతో చదువుకోవాలని, తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కోల సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు బిక్షపతి గౌడ్, ఈ శ్రీనివాస్, దార మహేష్, పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ కి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు వి. నరేందర్ రెడ్డి**




**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ (03 ఆగస్ట్ ) :**రానున్న బోనాల పండుగ సందర్భంగా జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని 286, 287 డివిజన్లలోని దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి. నరేందర్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ కి వినతిపత్రం సమర్పించారు. దేవాలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని భక్తులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అన్ని వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం తో పాటు డ్రైనేజీలను పూర్తిగా శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు అధికారులను కోరారు.ఈ సందర్భంగా వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా వేలాదిమంది భక్తులు దేవాలయాలను సందర్శించే నేపథ్యంలో అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేసి పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వెలుగులు, డ్రైనేజీ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా కల్పించాలని కోరారు. భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆటో బలరాం, రామచంద్ర రెడ్డి, రామ్మోహన్, వెంకటేష్ బాబు తదితరులు పాల్గొని, బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ వారోత్సవాలు

**భువనగిరిలో రాజీవ్ గాంధీ క్రికెట్ ట్రోఫీ ప్రారంభం**



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (03 ఆగస్ట్ 2026) :** యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానిక అరోరా కాలేజ్ గ్రౌండ్‌లో 'మొదటి రాజీవ్ గాంధీ క్రికెట్ ట్రోఫీ' పోటీలకు అట్టహాసంగా శ్రీకారం చుట్టారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగరపల్లి శ్రీవాణి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు సోమయ్య తదితరులు విచ్చేసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో వారు ముచ్చటించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. యువత చదువు, ఉద్యోగాలతో పాటే క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, నాయకత్వ లక్షణాల పెంపుకు దోహదపడతాయని పేర్కొన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన వారికి ఉద్యోగం, 500 గజాల ప్లాటు ఇవ్వాలి

**బీఎస్పీ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు సి.హెచ్ కరుణాకర్**




**మన తొలివెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సీ.హెచ్ రాజు (03 ఆగస్ట్ 2026) :** ప్రభుత్వ అవసరాల కోసం భూములు తీసుకుని పరిశ్రమలు నెలకొల్పిన సంస్థలలో పర్మినెంట్ ఉద్యోగాలు, ఒక ఎకరానికి 500 గజాల హెచ్ఎండీఏ ప్లాటు కేటాయించాలని బీఎస్పీ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు సీ.హెచ్ కరుణాకర్ కోరారు. సోమవారం ఇబ్రహింపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కారక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల ప్రత్యేక పారిశ్రామిక సంస్థ ఎస్ఈజెడ్ , టీసిఎస్, ఏరోస్పేస్ హెలికాప్టర్, విమానాల విభాగాల తయారీ సంస్థలతో పాటు ఇబ్రహీంపట్నంలోని బీడిఎల్, ఎన్ఎస్జి, ఆక్టోపస్, వైట్ గోల్డ్, క్లస్టర్ పార్కు, త్వరలో ప్రారంభం కానున్న బీఈఎల్ కంపెనీలలో భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకు 70 శాతం ఉద్యోగాలు ఇస్తామన్న గత పాలకులు చెప్పడం జరిగిందన్నారు. కావున 500 గజాల హెచ్ఎండీఏ ప్లాట్ తో పాటు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు గణేష్, జిల్లా కార్యదర్శి కొండ్రు రఘుపతి, నాయకులు మల్లెల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సఆర్ ప్రక్రియలో ప్రతి అర్హులైన పౌరుడి ఓటు హక్కు పరిరక్షించబడేలా ప్రత్యేక శ్రద్ధ



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (03 ఆగస్ట్ 2026) :** సఆర్ ప్రక్రియలో ప్రతి అర్హులైన పౌరుడి ఓటు హక్కు పరిరక్షించబడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరిగి ఎస్ఐఆర్ ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఓటర్లకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున పనిచేస్తున్న బీఎల్ఏలు పూర్తి బాధ్యతతో వ్యవహరించి సహాయం అందించాలని తెలిపారు. వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని బీఎల్ఏలకు సూచించారు. అదేవిధంగా ఓటు ఉన్నప్పటికీ ఎవరైనా ఓటర్లు అందుబాటులో లేకపోతే, సంబంధిత బీఎల్ ఓలను తిరిగి వారి వద్దకు తీసుకెళ్లి, వారి ఓటు హక్కు పరిరక్షించబడేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఓటరికి సహకారం అందించి ఒక్క ఓటు కూడా రద్దు కాకుండా చూడాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేసి ప్రతి అర్హత ఓటరుకి అండగా నిలవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులతో పాటు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఎంటీఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఈవోయు కార్మికుల నిరసనకు సీఐటీయూ కార్మిక సంఘం సంపూర్ణ మద్దత్తు

**సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక పోరాటంకీ సంఘీభావంగా వంట వార్పు కార్యక్రమం**





**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ (03 ఆగస్ట్ 2026) :**మేడ్చల్ జిల్లా బాలానగర్ లో ఉన్న ఎంటీఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు గత నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ ఫిక్స్డ్ టర్మ్ అండ్ నాన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్, సీఐటీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర అశోక్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంటీఆర్ పరిశ్రమలో కార్మికులు 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని ఫిక్స్డ్ టర్మ్ పేరుతో ఉద్యోగాలలో నియమించుకొని కార్మికుల చేత అధిక పని గంటలు చేయించుకుంటూ శ్రమ దోపిడి చేస్తుందన్నారు. 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన కార్మికులను కూడా పర్మినెంట్ చేయకుండా పని భారం పెంచుతున్నారని కార్మికులకు వేతనాలు పెంచడం లేదన్నారు. బోనస్ చట్ట ప్రకారం కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ కూడా ఇవ్వకుండా కార్మికులకు అన్యాయం చేయడం దుర్మార్గమన్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులతో సమానంగా ఉత్పత్తిలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నది. అదనపు పనికి డబుల్ వేతనం ఇవ్వకుండా సింగిల్ వేతనం ఇస్తూ కార్మికుల పట్ల యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది. పని ప్రదేశంలో కార్మికులపై అనేక రకాల వేధింపులకు గురి చేస్తూ పని భారాన్ని పెంచుతున్నది. ఈ దారుణమైన పరిస్థితిల ఉన్న నేపథ్యంలో ఫిక్స్డ్ టర్మ్ కార్మికులు గత ఐదు రోజులుగా పోరాటం చేస్తున్న కంపెనీ యాజమాన్యం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు మద్దతుగా వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు కార్మికులలే వంట చేసి భోజనాలు పెట్టుకుని వారి నిరసన తెలియజేసారు. ఈ వంట వార్పు కు సహకారం చేసిన సీఐటీయూ అనుబంధ సంఘం ఏపీరాక్ యూనియన్ ఎంటీఆర్ యూనియన్ కీ సంఘీభావం ఇచ్చారు. ఇప్పటికి అయినా సమస్య పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ కార్యదర్శి కార్యదర్శి రాజశేఖర్,కీలుకాని లక్ష్మణ్ కార్మికులు సింహాచలం, లక్ష్మణ్, మదన్, మోసిన్, రాజకుమార్, లింగం రాజు ఫైజల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద రేకుల షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (03-08-2026) :**భక్తులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించే ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం రేకుల షెడ్డు పనులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త మాధరి రమేష్ తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెలగూడలో ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న రేకుల షెడ్డు నిర్మాణ పనులను కమిటీ సభ్యులతో కలిసి ఆయన సోమవారం ఘనంగా ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ?గత నెలలో జరిగిన విగ్రహ పున: ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తనను కలిసి దేవాలయం ముందు రేకుల షెడ్డు వేయవలసిందిగా కోరారన్నారు. ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి కమిటీ సభ్యులతో కలిసి స్వయంగా పనులను ప్రారంభించినట్లు మాధురి రమేష్ తెలిపారు. భక్తులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ సేవను చేపట్టడం తన అదృష్టమని అయన పేర్కొన్నారు. ?ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులకరం శివశంకర్ ముదిరాజ్, ఆలయ్యు కమిటీ చైర్మన్ దయానంద్ ముదిరాజ్, అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, సభ్యులు పోతురాజు బాలకృష్ణ, గోపిరెడ్డి, సాయం వెంకటేష్ ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, నాగరాజు తో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రీరామరక్ష



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (03 ఆగస్ట్ 2026) :** మండలంలోని కొండగడప రెండవ అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్‌లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాలుగో వార్డు కౌన్సిలర్ కొండ శోభ సోమల్లు, ఎంఎల్‌హెచ్‌పి ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండ శోభ సోమల్లు మాట్లాడుతూ.. తల్లిపాలు పిల్లలకు శ్రీరామరక్ష లాంటివని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా తల్లిపాలు ఎంతగానో కాపాడుతాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ (ఎఎంసీ ) అలివేలు మంగ, ఆశా వర్కర్ బి. ఎల్లమ్మ, ఆయా (ఎ డబ్ల్యూ హెచ్ ) సీ.హెచ్. మంగమ్మతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తుక్కుగూడ, శ్రీరామ కాలనీలో ఘనంగా బోనాలు





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడ, శ్రీరాం కాలనీలో ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాఢ మాసం గ్రామ దేవతల ఆరాధనకు అత్యంత పవిత్రమైనదని అన్నారు. ఈ మాసంలో గ్రామదేవ తలకు బోనాలు, పిండి వంటలు, నైవేద్యాలు సమర్పించి భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటారని పేర్కొ న్నారు. అమ్మవారి కృపతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలు సుఖసంతో షాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం బోనాల ఉత్సవాల ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, పోతు రాజుల విన్యాసాలు, శివ సత్తుల పూనకాలు, దేవతామూర్తుల వేషధారణలు, సాంప్ర దాయ నృత్యాలు, డీజే ఆటపాటలతో బోనాల ఉత్సవాలు వైభవంగా సాగా యి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మనోజ్ కుమార్, మాజీ బీజేపీ అధ్యక్షులు కపిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు రాజమోని రాజు ముదిరాజ్ , శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, బీజేపీ నాయకులు అంబోజి శ్రీనివాస్ , సుమిత్, షేర్ సింగ్, నాగార్జున, శివ, బీజేవైఎం నాయకులు మురళి కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

